# అర్థం

**—జోయ జంగయ్య**

రాజధానిలో అల్లర్లు, కర్ఫ్యూ. ప్రజా జీవితం స్తంభించి పోయిన దృష్ట్యా ప్రభుత్వం విఫలమైందని పత్రికల విమర్శ నిరసనగా రాష్ట్రమంతటా బంద్. టర్నోవర్ టాక్స్ పెంచినందుకు వ్యాపారస్తుల పిలుపు. మరునాడు బంద్ తెల్లారి ఆదివారం!

మొదటి తారీకు నాటి నుండి, నాలుగో తారీకు వరకు దుకాణాలు తెరవలేదు. దుకాణాల్లో దుమ్ము, జన జీవనంలో యిబ్బంది పేరుక పోతుంది. చిన్న చిన్న వర్తకులకు రావలసిన బాకీలు పాత బాకీల పద్దుల్లోకి చేరిపోతున్నవి. పెద్ద కొడుకు వసూళ్ళకు వెళ్ళగా నారాయణ దుకాణం తెరచి కూర్చున్నాడు. గుమస్తా పిల్లవాడు తరాజును తుడుస్తూ వున్నాడు.

జనం అప్పడప్పడే వస్తున్నారు. కొందరు బాకీ బాపతు రూపాయిలు యిచ్చి సామానుకు సాయంత్రం వస్తామని చెప్పి వెదుతున్నారు.

పదకొండు అయింది. రద్దీ బాగా పెరిగింది. వున్నట్టుండి దుకాణాల్లోని గుమస్తాలు పక్క దుకాణాల్లోకి పరుగులు, గుసగుసలు. కొందరు సేట్లు దుకాణాలు వదిలి టీకొట్లలోనికి వెదుతున్నారు. పక్క దుకాణపు గుమస్తా వచ్చి నారాయణ చెవిలో కూడా ఏదో చెప్పాడు. "సరే" అని తలవూపి తన పనిలో తాను మునిగిపోయాడు.

ఓ జీపువచ్చి దుకాణం ముందు ఆగింది. ఇద్దరుదిగి ఎదురు దుకాణంలోకి ఒకరు, నారాయణ దుకాణంలోకి మరొకరు నడిచారు.

నారాయణ లేచి నిలుచోని నమస్కారం చెప్పాడు. ప్రతి నమస్కారం చేసినట్టు చేయి సైగచేసి "నేను ఎ.సి.టీ.వో.ను దుకాణాన్ని ఇన్‌స్పెక్షన్ చేయాలి" అంటూ చేతిలోని డైరీని ఫైల్ ప్యాడ్‌ను, గల్లా పెట్టె మీద వుంచాడు.

"మొన్న డి.సి.టి.ఓ.గారు" అన్నాడు నారాయణ వినయంగా

"మాది స్పెషల్ పార్టీ. లెక్కల పుస్తకం యిలా యివ్వు" అంటూ పక్కనే వున్న స్టూల్ మీద కూర్చున్నాడు. "ఏం స్పెషల్ పార్టో! ఏం మన్నో! వ్యాపారం కంటే దొంగతనం చేసిందే మేలున్నట్టుంది" అంటూ లోలోపల గొణిగాడు. "కిలో గోధుమలివ్వండి" అంటూ ఓ కస్టమర్. జోకి యిచ్చాడు.

"గోధుమలన్నీ పుచ్చువా?" కస్టమర్.

"మా పొలంలో పండినయి కావండి. గవర్నమెంట్‌వాళ్ళిచ్చినవి" దొంగన్ను గూర్చిన అచూకి, పోలీసు వాళ్ళకు చెప్పినట్టు చెప్పాడు. "రెండు కిలోల బియ్యం" ఓ స్త్రీ.

జోకి సంచిలో పోసిన బియ్యాన్ని చేతులోకి తీసుకొని చూసి, మళ్ళీ సంచిలోకి వదులుతూ "నూకలెక్కువ వున్నాయ్" అన్నది. "బియ్యం గవర్నమెంట్ వాళ్ళిచ్చినవే, ధర వాళ్ళు నిర్ణయించిదే మేము ఏమైనా జోకివ్వాల్సిందే! వెనకట మేము స్వయంగా వ్యాపారం చేసేవాళ్ళం. మంచి సరుకులు – మంచి లాభాలు. ఇప్పడు సర్కారు సరుకులు – సర్కారు ధరలు! మేము చేసేది కూలే" అంటూ గుక్క తిప్పకుండా అనేసర్కి ఆమె నోరు కదపకుండా రోడ్డెక్కింది.

"రెండు రిన్ సబ్బులు, ఓ లక్స్ యివ్వండి" అంటూ అలమారల వైపు చూస్తున్నాడు ఓ కాలేజి విద్యార్థి.

'లక్స్ సుప్రీమా? మామూలిదా?'నారాయణ. "సుప్రీమంటే చాలా బాగుంటదా!" అన్నాడు కాలేజి కుర్రాడు.

"బాగుంటదా అంటే బాగుండదూ మరి. స్పెషల్ చాయ్‌కు సాదా చాయ్‌కు తేడా లేదా?"

"వుంటది"

"ఆ రెంటిలో కూడా అంతే తేడా" అంటూ వోసారి ఎ.సి.టి.వో.గారి వైపు చూసి "ఈ కంపెనీ వాళ్ళు ధరలు పెంచాలనుకున్నప్పడు వస్తువు రంగును మార్చడం,ఆకారం మార్చడం అసలైన బరువునుతగ్గించి సుప్రీం, స్పెషల్ లాంటివి తగిలించి రేటును పెంచేస్తే వున్న మహారాజులుకొంటనే వుండిరి!"

విద్యార్థి నవ్వి "అయితే సాదా సబ్బే ఇవ్వండి"

సబ్బులను యిచ్చాడు గుమస్తా. విద్యార్థి జేబులోనుండి డబ్బు తీసి నారాయణకిస్తూ మరో వైపు–

"నాకు తెల్సులేవయ్యా నేను వ్యాపార శాస్త్రమే చదువుతున్నా. దేశాన్ని ముంచేస్తుంద్రు!"

"ఎవరు ముంచుతుంద్రు? నాయకులు. వాల్లెనుక జండాలు పట్టుకొని జై కొడుతూ తిరిగే మీరు! వాళ్ళను పెంచి పోషించే బడా వ్యాపారులు కావచ్చు. మేము రోజు కూలీలం నా మట్టుకు నేను ముప్పై ఏండ్ల నుండి ఈ వ్యాపారం చేస్తన్నా సాహుకారిని కాలేదు! సన్యాసిని కాలేదు"

"అందరూ ముంచుతూనే వున్నారు" అంటూ తన సైకిల్ కదిలించాడు విద్యార్థి.

అంతవరకు వాళ్ళ సంభాషణవింటూ తన పని తాను చేసుకుంటున్న ఎ.సి.టి.వో.గారు "అవును ఆ అబ్బాయికి సబ్బుల బిల్ ఎందుకివ్వలేదు?"

"బిల్ యిచ్చేవరకాగిండా సార్" వుపన్యాసం యిచ్చుకుంటు పోతనే వుండే.

"పర్చేజ్ బిల్స్ అన్నీ జమా ఖర్చుచేసినట్లేనా?"

"చేయకపోతే ఎలా కుదురుద్ది"

"కుదరేది కుదరందీ నాకు తెల్సు గాని, గోదాం చూద్దాం పదా"

"అరె పిలగ నేను వొచ్చేవరకు ఏది అమ్మకు" అంటూ గల్ల పెట్టెకు తాళం వేసుకొని యిద్దరూ గోదాం వైపు నడిచారు.

** ** **

"ఈ పుస్తకంలో రాసిన వాటికి, యిక్కడ వున్న నిలవలకు లెక్క కలవడం లేదు"

"అయ్యో" అంటూ చేతులు కట్టుకొని నిలుచున్నాడు.

## ఆవేశానికి బ్రేకు వేసిన శ్రీశ్రీ



ఒకసారి ఓ సాహితీ సంస్థవారు కవులను, పండితులను ఓ సమావేశానికి ఆహ్వానించారు. అధ్యక్షుల తొలి పలుకు, ముఖ్య అతిథిగారి భాషణం పూర్తి అయ్యాక ఓ యువ కవి లేచి సాహితీ సంస్థల దగ్గర్నుంచి దేశ రాజకీయాల వరకూ చీల్చి చెండాడుతు ఆవేశంతో ఎక్కడ ఆగకుండా మాట్లాడేస్తుంటే ప్రక్కననే వున్న శ్రీశ్రీ పదే పదే చేతి గడియారం చూసుకోవడం చేసారు. అది గమనించిన యువకవి మొత్తానికి ప్రసంగం ముగించి కూర్చున్నాడు. సభాధ్యక్షుడయిన శ్రీశ్రీ మైకందుకుని ఈ 'సమావేశం'లో మీరు మరీ అంత 'ఆవేశ' పడిపోతే ఎలా కవిగారూ! అని చమత్కరించేసరికి సభ ఘొల్లుమంది. 'సమావేశం' 'ఆవేశం' ఈ రెంటిని ఒక చోట వాడి శ్రీశ్రీ తన చమత్కృతిని ప్రదర్శించారు.

— జి. పవిపిరెడ్డి

"ఏది కరెక్ట్! పుస్తకమా! స్టాకా!" అంటూ నారాయణ వైపు చూశాడు.

"టీ తాగుతారా సార్"

"వద్దబ్బా యిప్పుడే తాగొచ్చా"మళ్ళీ పుస్తకంలో చూస్తూ

"పోనీ కూల్‌డ్రింక్"

ఓసారి నారాయణను, నారాయణ నిలుచొన్న తీరుని చూసి "తర్వాత తాగుదాం" అంటూ గోదాము నాలుగు మూలల కలియ జూస్తున్నాడు. నారాయణ మూలకున్న వో ఫోల్డింగ్ చేర్‌ను దుమ్ము దులిపి వేశాడు.దానిమీద కూర్చుంటూ "కేసు రాయక తప్పదయ్యా బాబు" అన్నాడు. నారాయణ కాళీ డబ్బాను తెచ్చి ముందుంచగ దాని మీద డైరీని, ఫైల్స్ పెట్టి తెల్ల కాగితాన్ని తీసి, సైడ్‌ను మలుస్తున్నప్పుడు బయట సైకిల్‌కు స్టాండ్‌వేసి లోనికొచ్చాడు ఓ యువకుడు.

"మా పెద్దోడు ప్రసాద్, కాలేజి చదువుతున్నాడు."మన ఎ.సి.టి.వో.గారు.

"నమస్కారం సార్"

"నమస్కారం ఏం చదువుతున్నావ్?"

"బి.కాం. సార్"

"గుడ్ వృత్తికి తగ్గ చదువు" అంటూ కనుబొమ్మలను కదిలిస్తూ నారాయణ వైపు చూశాడు.

నారాయణ ముఖంలో కొంచెం నవ్వు పొడ కదిలింది

"తమరికెందరు సార్ పిల్లలు" నారాయణ సంభాషణను పొడిగిస్తూ

"ఓ అమ్మాయి యిద్దరబ్బాయిలు"

"జమ రెండైతే, ఖర్చు ఒకటి, అదృష్టవంతులు"

"ఏం జమో! ఏం ఖర్చో ఏది మన చేతిలో లేదు!"

"అవును అంతా వాని దయ"

నారాయణ జేబులో చేయిపెట్టి-

"మీది మీకు----" అంటూ ఆఫీసర్ కళ్ళలోకిచూశాడు.

ఆఫీసర్ మౌనంగా నారాయణ వైపు చూశాడు.

ప్రసాద్ యిద్దరు వైపు చూశాడు.

నారాయణజేబులోని నోట్లు ఆఫీసర్ జేబులోకి వెళ్ళినవి.

"కేసు తప్పదు"

"ముడుపు చెల్లించినా కేసా?" అన్నట్టు చూశాడు నారాయణ

"ఈ రోజు ఓ రెండు కేసులు బుక్ చెయ్యమని మా పై అధికారి ఆర్డర్"

"నాబోటి చిల్లర కొట్టోడే దొరికిండా సార్, మీకు వూళ్ళో యింకా ఎంతో"

"చూడు నారాయణగారు దొరికింది ఎరక అయినా చేపను పట్టానుగదా అనుకుంటూ చేపలుపట్టేవాడు కొర్ర మేనుతగలడం "

నారాయణకు చెమటలు పోస్తున్నాయి.



ప్రసాద్ గోడకు ఆనుకొని నిల్చొని అంతా గమనిస్తున్నాడు.

"నీవు మాత్రం చిన్నోనివా, ఓ దుకాణం, దానికో గోదాం. బి.కాం. చదువుతున్నకొడుకు, రేపుఎం.బి. ఎ. చేస్తాడులే" మాటలు మార్చుతూ.

"ఏం చదువుతాడో మొన్న ఓ సబ్జక్ట్ తప్పాడు"

"అరె అలాగ"

"వాండేం తప్పలేదు సార్‌దిక్కుమాలిన నాదే తప్ప సార్. అక్కడ కాలేజి చదవాలి. ఇక్కడ వ్యాపారంలో సహాయం చెయ్యాలి"

"చదువుకునే కుర్రాళ్ళకి వేరే పని చెప్పొద్దు"

"మేం చెపుతాం సార్, వాళ్ళంతట వాళ్ళే వచ్చి అదో యిదో చేస్తుంటారు"

"అలా కూడ చెయ్యనియ్యొద్దు. అసలు వీళ్ళను దూరంగా వుంచాలి. మా అబ్బాయి గూడ పెద్దోడు యింటర్ కాగానే శలవుల్లో బీబీనగర్ దగ్గర వున్న మా ఫ్యాక్టరీ దగ్గరికి వెడతానని, నా స్కూటర్ అడిగే వాడు. నేను వెళ్ళనియ్యక పొయ్యేది. డొనేషన్సు ముఖం చూడకుండా వాన్ని బెంగుళూరులో బి.టెక్.లో చేర్పించాను. ఆ తర్వాత రెండవ వాడు హైదరాబాద్‌లో. మాదో చిట్‌ఫండ్ కంపెనీ వుంది. అక్కడికెళ్ళి కూర్చునేది. మన చిట్‌ఫండ్ అలా నడుస్తుంది. యిలా నడుస్తాందని యింటి దగ్గర తల్లితో చెప్పేవాడట. అది తెల్సి వాన్ని గూడ యిక్కడ వుండకుండా మద్రాసులో ఎం. బి.బి.ఎస్.లో మొన్ననే చేరిపించా. ఏదో దేవుని దయవల్ల యిద్దరు పెద్ద చదవుల్లో చేరిపోయారు. పోతే అమ్మాయి ఎస్.ఎస్.సి. చదువుతుంది. అది మాతోనేవుండనుకో!"

"ఆడపిల్లలు ఫర్వాలేదులెండి. చదివించే వరకు చదువుకుంటారు"

"ఆ తర్వాత ఓ మంచి సంబంధం చూసి బంజారా హిల్స్‌లో ఓ యిల్లుంది. దాన్ని కట్నం కింద యిచ్చేస్తే ఫినిష్. మన బాధ్యతలు తీరినట్లే. అంతా వాని చలువే"

"బాధ్యతలు ఓనాడు తీరుతాయా సార్ చచ్చిందాక వుంటాయ్" అంటూ ఎసిటివో కళ్ళలోకి చూశాడు.

"ఏదో మనిషై పుట్టినందుకు మన

పనులుమనం చేసుకుంటూపోవాలి. మిగతాది ఆపైవాని యిష్టం.' '

"ఓ యిద్దర్ని పిలుస్తావా! పంచ నామా రాస్తాను"

"ఏం రాస్తారుసార్ యింత చెప్పినా మీరు మళ్ళీ మొదటికొచ్చారు"

"అంటే కేసు రాయనని చెప్పానా?"

"మీరట్లంటే మేం ఎట్లా బతుకుతాం సార్. ఓ బిల్ అటు యిటు. మీ కంటే మీ తాత, తండ్రీ సంపాదించి మీకిచ్చారు దాన్ని మీరు.."

"ఏంటి తాత...తండ్రి సంపాయించి యిచ్చారా? అబ్బే అదేం లేదు. మా నాయనగారు నా చిన్నప్పుడే పోయారు. వీటన్నిటిని నేను నా స్వయంగా సంపాదించుకున్నా. నా యిరువై ఏండ్ల సర్వీసులో ఎంతో కష్టపడ్డా. ఆపైన ఆదేవుని దయ"

నారాయణకు ఓ మాదిరి నవ్వొచ్చింది. కాని దాన్ని లోలోపలనే అన్చుకున్నాడు. అంతలోనే ఓ పంది కొక్కు కొబ్బరి ముక్కను నోట కర్చుకొని ఓ మూలనుండి మరో మూలకు పరుగెత్తింది.


"అయినా మీరు అంశమంతులు సార్!

కష్టపడితే మాతరం శ్రీమంతులవుతారా?

కష్టపడుతూనే పస్తుండే వాళ్ళెంత మంది? వాచ్ చూసుకొని "చాలా టైమైంది పిలు. పిలు. పంచనామా పూర్తి చేయాలి"

"వొద్దు సార్ యీసారికి వొదిలేయండి. యికనుండి కరక్టుగా వుండే

## మళ్ళీ బాధ గురించే



ఏదో వుంది కదూ!
ఎక్కడో ఏ మూలో
కెరటాలపై తేలుతున్న పువ్వులానో
అగ్ని పర్వతపుటంచుపై
అచంచలంగా మెరుస్తూన్న ఇంద్ర ధనుస్సులానో
ఏదో అసూర్యంపశ్యగా
అనుభూతంగా వుంది
అదేమైతేనేం?
ఉదయాకాశాన ఉల్కావశిష్టంగా
క్షణ ప్రభలా
అనుక్షణ భ్రమలా అవలీలగా వుంది
సరిగ్గా దాని కోసమే!
ఆ సంచారిణీ దీపశిఖాంచల స్పర్శ కోసమే
ఈ రాత్రంతా నేనిలా!
చాలు. దానిగురించీ ఇంకేవీ అడక్కు
రోదించు. దాన్ని శోధించు
అది సముద్ర కాఠిన్యంతో సజల శరీరంతో
వెన్నులోకి స్ఖలించే విద్యుత్ సర్పాల కోసమే!
మళ్ళీ బాధ గురించే...

—వాసు

టట్టు చూస్తాను"

"కేసు కావాలని చెప్పానుగా" అంటూ వ్రాస్తూపోతున్నాడు.

"సార్ సార్" అంటూ నారాయణ ఆఫీసర్‌చేతులు పట్టుకోబోగ–

"చెప్పేది వినవయ్యా, ఏం కాదు. ఫైన్ పడతది" అంటూనే రాస్తూనేవున్నాడు.

పక్కనే నిలుచోని చూస్తున్న ప్రసాద్ ఓపికను కోల్పోయి

"నాన్నా! రాసుకోని– మనం వో దొంగతనం చెయ్యలేదు, టాక్స్ ఎగ్గొట్టలేదు. పావలా వీళ్ళకిచ్చి ముప్పావలను మిగిలించుకోలేదు ఏదో పొరపాటైంది. అంతే–"

"ఎగ్గొట్టే ఉపాయంతోటే అలా చేస్తారు"

"ఆ మేము అలా ఎగ్గొట్టి ప్రభుత్వాన్ని మోసం చేస్తే ఈపాటికి మాకు బంగళాలుండేవి, ఫ్యాక్టరీలుండేవి, చిట్‌ఫండ్ కంపెనీలుండేవి! మేము పెద్ద పెద్ద డొనేషన్స్ కట్టి పెద్ద చదువులే చదివేవాళ్ళం! తరతరాల నుండి ఈ బేరం ఎందుకుచేస్తూవుండేవాళ్ళం! మేమూ ఎంతో సంపాయించేవాళ్ళం. గోదాముల్లో సరుకులనుబ్యాంకుల్లో కుదువ వుంచే వాళ్ళమా! అందుకే కేసు రాయండి"

రాయడం ఆపి ప్రసాద్‌వైపు చూస్తున్న ఎ.సి.టి.వో.గారి గొంతులో తడారింది.మెల్లగా జేబులో చెయ్యి పెట్టి యింతకు ముందు నారాయణ యిచ్చిన నోట్లనుతీసి తన ముందున్న డబ్బా మీద పెట్టాడు.ప్రసాద్‌మాట్లాడుతూనే వున్నాడు.

"కోర్టు కెక్కించండి. అన్నీ మేము అక్కడే చెపుతాం. అసలు ఎవరు టాక్స్ ఎగ్గొడుతున్నారు? ఎలా ఎగ్గొడుతున్నారు? అలా పోగొట్టమని దారులు చూపించి దానిని చట్టం దృష్టి నుంచి తప్పించి వాటాలుగా పంచుకొని ఆడంబరమైన జీవితాలను ఎవరు గడుపుతున్నారో! ఎవరుఆస్తులుసంపాదించుకుంటున్నారో అన్నీ ఎంక్వైరీ కావాలి. మనుషులను మోసం చేసి సంపాదిస్తూ దేవునిదయంటు బుకాయిస్తున్నదెవరో" ప్రసాద్ యింకా మాట్లాడుతూనే వున్నాడు.

ఎసిటివోగారి వళ్ళంతా చెమట పట్టింది. "రేపు ఆఫీసుకురండి" అంటూమెల్లగా లేచి కాగితాలను చంకన పెట్టుకొని దస్తీతో నుదురును తుడుచుకుంటూ బయటికి నడిచాడు

నారాయణ నోరువిప్పలేక నిలుచుండిపోయాడు. ప్రసాద్‌చూపులు ఎసిటివోనే వెంటాడుతున్నాయి.

